ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 18.11.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ రెండు రోజుల పర్యటన కోసం అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు.

2. తెలంగాణా రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర లాల్ ఖట్టర్ హామీ ఇచ్చారు.

3. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై కోర్టు ధిక్కరణ పరిస్థితి రాకుండా స్పీకర్ కఠిన నిర్ణయాలు తీసుకోవాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కోరారు.

4. త్వరలో గ్రామ పంచాయితీలకు మాత్రమే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయించింది.

**రాష్ట్రపతి**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల పర్యటన కోసం ఉన్నతాధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 21, 22 తేదీల్లో రాష్ట్రపతి హైదరాబాద్ లో పర్యటించనున్నారు. 21న మధ్యాహ్నం బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకున్న తర్వాత రాష్ట్రపతి రాజ్ భవన్ కు వెళ్తారు. అక్కడినుంచి సాయంత్రం బొల్లారంలోని రాష్ట్రపతి భవన్ కు చేరుకొని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన భారతీయ కళా మహోత్సవంను ప్రారంభిస్తారు. 22వ తేదీన ఉదయం

బయలుదేరి బేగంపేట ఎయిర్ పోర్టు నుంచి పుట్టపర్తికి వెళ్తారు.   ఈ పర్యటనకు సంబంధించి అన్ని విభాగాల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

ఎం.ఎస్.ఎం

**పట్టణాభివృద్ధి:**

తెలంగాణా రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర లాల్ ఖట్టర్ హామీ ఇచ్చారు. అన్నీ ప్రాంతాలు , గ్రామ స్థాయి వరకు అభివృద్ధి చెందినపుడే 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధన సాధ్యం అవుతుందని అన్నారు. ఇందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారంతో పనిచేయాలని తెలిపారు. త్వరలో హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ పనుల్లో కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని అన్నారు. మూసీ ప్రక్షాళన ప్రాజెక్టుకు కూడా సహకారం ఉంటుందని చెప్పారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన ఆరు దక్షిణ-తూర్పు రాష్ట్రాల పట్టణాభివృద్ధి శాఖ మంత్రుల ప్రాంతీయ సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

**(Soundbyte- మనోహర లాల్)**

అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ , మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్డు, గోదావరి జలాల తరలింపు, మూసీ ప్రక్షాళనతో పాటు వివిధ అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వ సహకరించాలని కోరారు.

**(Soundbyte- CM)**

ఆంధ్రప్రదేశ్, గుజరాత్, పట్టణాభివృద్ధి మంత్రులు, దక్షిణ – తూర్పు రాష్ట్రాల ఉన్నతాధికారులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు , పలువురు ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

**---MSL**

**కిషన్‌రెడ్డి**

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోకుండా తాత్సారం చేసిన స్పీకర్ వైఖరిపై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు యావత్ తెలంగాణ సమాజం మొత్తానికి బాధ కలిగిస్తాయని , అందువల్ల కోర్టు ధిక్కరణ పరిస్థితి రాకుండా ఇప్పటికైనా స్పీకర్ కఠిన నిర్ణయాలు తీసుకోవాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కోరారు. రాజకీయ ఒత్తిళ్లను ఖాతరు చేయకుండా చట్ట ప్రకారం నిర్ణయం తీసుకోవాలని హితవు పలికారు.

డెస్క్

**కేబినెట్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో గ్రామ పంచాయతీలకు మాత్రమే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ప్రభుత్వ ఆలోచనకు చట్టపరమైన అడ్డంకులు ఎదురవుతున్న నేపథ్యంలో గ్రామీణ స్థానిక సంస్థల ఇతర ఎన్నికలు వాయిదా వేసింది. నిన్న సాయంత్రం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం తర్వాత రాష్ట్ర సమాచార , ప్రజా సంబంధాల మంత్రి పి. శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు మాత్రమే ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించిందని చెప్పారు. అయితే, స్థానిక సంస్థల్లో బీసీలకు ఈ కోటాలను కేటాయించడానికి అధికారికంగా చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో కాంగ్రెస్ పార్టీ 42 శాతం సీట్లు బీసీలకు కేటాయిస్తుందని ఆయన అన్నారు. ఇక , గిగ్ కార్మికుల సంక్షేమాన్ని నిర్ధారించే లక్ష్యంతో ఒక బిల్లును తెలంగాణ మంత్రివర్గం ఆమోదించింది. రాష్ట్ర కార్మిక మంత్రి జి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ఈ బిల్లును త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం పొందుతామని అన్నారు.

ఎంఎస్ఎల్

**ప్రజాపాలన**

ప్రజాపాలన ద్వారా మేలు చేయాలనే ఆలోచనతో , ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జీ. వివేక్ వెంకట స్వామి తెలిపారు. ఈరోజు గజ్వేల్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి

మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో 5 లక్షల కొత్త రేషన్ కార్డులను అందజేశామని, దేశంలో ఎక్కడ లేని విధంగా సన్నబియ్యం అందజేస్తున్నామన్నారు. విద్య , వైద్యం సంక్షేమంపై ప్రభుత్వం ఎక్కువగా ఖర్చు చేస్తుందని తెలిపారు.

పిటిసి, సిద్దిపేట

**ANDHRA - MAOISTS**

ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని మారేడుమిల్లి ప్రాంతంలో ఈరోజు పోలీసులతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక అగ్రనేతతో సహా ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ప్రాంతంలో పోలీసు ఆపరేషన్ సందర్భంగా ఉదయం 6 గంటల నుంచి 7 గంటల మధ్య ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ప్రస్తుతం భారీ కూంబింగ్ ఆపరేషన్ జరుగుతోందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు.

**NSD**

**బీమా**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్లు , ట్రాలీ ఆటోల డ్రైవర్లకు బీఆర్ఎస్ తరఫున 5 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పిస్తానని , అవసరమైన ప్రీమియం తానే చెల్లిస్తానని , ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు , సిరిసిల్ల శాసనసభ్యులు కే. తారకరామారావు తెలిపారు. నియోజకవర్గ పర్యటనలో పలువురు ఆటో డ్రైవర్లు ఆయనను కలిసి తమ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... జిల్లాలోని ఆటో డ్రైవర్లు వివరాలను తనకు అందజేయాలని, జాబితా అందిన మూడు , నాలుగు రోజుల్లోనే చెక్కులు పంపిస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు.

పిటిసి, సిరిసిల్ల

**క్రీడలు**

యువత క్రీడల్లో రాణించాలని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. యువజన క్రీడల శాఖ ఆద్వర్యంలో జిల్లా అధికారి అశ్వక్ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించిన యువజనోత్సవాలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

పిటిసి, ఆసిఫాబాద్

**మీటర్లు**

ప్రధానమంత్రి జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకంలో భాగంగా ఆసిఫాబాద్ జిల్లాలోని గిరిజనులకు ఉచిత విద్యుత్ మీటర్లు అందజేస్తున్నట్లు విద్యుత్ శాఖ జిల్లా అధికారి శేషారావు తెలిపారు. గడలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కౌటగూడలో లబ్ధిదారుడు శ్యామ్ రావు కు ఉచిత విద్యుత్ మీటర్ ను డిఈ వీరేశంతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

బైట్ - శేషారావు,

పిటిసి, ఆసిఫాబాద్

**అవగాహన**

వానాకాలం పంట పూర్తి కావడంతో వరి కోతల అనంతరం కొయ్యలను కాల్చడం వల్ల భూసారం కోల్పోవడమే కాకుండా వాతావరణం కలుషితం అవుతుందని, రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయిని పల్లి మండల  వ్యవసాయ అధికారిణి ప్రణీత చెప్పారు. రైతులకు అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ...

బైట్ – ప్రణీత

పిటిసి, సిరిసిల్ల

**నోటీసులు**

రాష్ట్రంలో నిబంధనలు పాటించని 196 ఔషధ దుకాణాలకు డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) అధికారులు షోకాజ్ నోటీసులు అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా డీసీఏ అధికారులు నిన్న పలు ఔషధ దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. హయ్యర్ జనరేషన్ యాంటీబయాటిక్స్ , వైద్యుల చీటీ లేకుండా ఔషధ అమ్మకాలు తదితర కోణాల్లో ఈ దాడులు జరిగాయి.

డెస్క్

**డ్రగ్స్**

మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్  కోయ శ్రీ హర్ష అన్నారు. మన చుట్టూ ఉన్నవాళ్లెవరూ  మాదకద్రవ్య బారిన పడకుండా మన వంతు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా  జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బందితో కలెక్టర్ మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.

పిటిసి, పెద్దపల్లి

**వాతావరణం**

రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగింది. సాయంత్రం నుంచి ఉదయం 9 గంటలైనా ఆ ప్రభావం కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 7 డిగ్రీలు , సంగారెడ్డి జిల్లాలో 7.1 డిగ్రీలు , ఆదిలాబాద్ జిల్లాలో 7.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సరాసరి ఉష్ణోగ్రత కనిష్టం 8.4 డిగ్రీలుగా నమోదయ్యింది. జిల్లాలోని రుద్రంగిలో అత్యల్పంగా 8.4డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది.

డెస్క్

**సర్దార్**

ఉక్కు  మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా యూనిటీ మార్చ్ సంతోషకరమని అదిలాబాద్ ఎంపీ నగేష్ అన్నారు. నిన్న సాయంత్రం నిర్మల్ పట్టణంలో యూనిటీ మార్చ్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. అనేక రాజ్యాలుగా ఉన్న మన దేశాన్ని సర్దార్ ఏకం చేశారని అన్నారు. నిజాం రాజ్యాన్ని కూడా స్వతంత్ర భారతదేశంలో విలీనం చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ పటేల్ అని తెలిపారు.

పిటిసి, నిర్మల్

**సమ్మె**

రాష్ట్ర జిన్నింగ్ మిల్లుల సంఘం పిలుపు మేరకు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిన్నింగ్ మిల్లులు బంద్‌లో పాల్గొంటున్న నేపథ్యంలో.. పత్తి రైతులు CCI కి అమ్మడానికి పత్తిని తీసుకువెళ్లొద్దని.. భద్రాద్రి జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సిసిఐ సీఎండీతో రాష్ట్ర జిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ ప్రతినిధుల మధ్య ముఖ్యమైన చర్చలు జరగనున్నాయని.. ఈ చర్చల అనంతరం పరిస్థితులపై స్పష్టత వచ్చిన తరువాతే పత్తి కొనుగోలు ప్రక్రియపై తదుపరి సూచనలు జారీ చేస్తామని ఆయన తెలిపారు.

పిటిసి, భద్రాద్రి